# పత్రికా ప్రకటన

## కే.జీ.బీ.వీ లో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి మరో అవకాశం

వై.ఎస్.ఆర్ జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయములలో వ్యాయామ ఉపాధ్యాయులు (పి.ఈ.టీ) పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 29 & 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ. ఎ.ప్రభాకర్ రెడ్డి, అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, కడప తెలిపారు. ఇది వరకే (అనగా 06-12-2021 నుండి 11-12-2021 వరకు) దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరల దరఖాస్తు చేసుకొనవలసిన అవసరం లేదు. అలాగే ఏపీ టెట్ అర్హత లేని వారు కూడా వ్యాయామ ఉపాధ్యాయులు (పి.ఈ.టీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. పోస్టులకు తగిన విద్యార్హతలు గల మహిళా అభ్యర్థినులు డిశంబర్ 30 వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు వై.ఎస్ .ఆర్ జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో నేరుగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. గెజిటెడ్ అధికారులతో ధృవీకరించబడిన విద్యార్హతల పత్రాలు దరఖాస్తు తో పాటు సమర్పించాలి. దరఖాస్తు నమూనా, అర్హతలు, పోస్టులకు సంబంధిచిన ఇతర వివరాల కోసం http://www.ssakadapa.com/ వెబ్ సైట్ ను చూడగలరు.

28/12/2021.

అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్,
సమగ్ర శిక్ష,
కడప.

GCDO 28/12/2021

28/12/2021.

28/12